చీటి సకలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. చిత్రంలో ప్రతాప్‌రెడ్డి, పార్టీ శ్రేణులు

సోదరికి కేసీఆర్ నివాళి

బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సోదరి చీటి సకలమ్మ ద్వాదశ దిన కర్మ కార్యక్రమం కొంపల్లిలో మంగళవారం జరిగింది. కేసీఆర్‌తోపాటు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు హాజరై ఆమె చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు.

– కుత్బుల్లాపూర్

కేసీఆర్‌కు మోదీ లేఖ

సకులమ్మ మృతిపై సంతాపం

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అక్క చీటి సకులమ్మ మరణం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం ప్రకటించారు. ఈ మేరకు కేసీఆర్‌కు ఆయన సంతాప సందేశాన్ని పంపించారు. సోదరి మరణంతో బాధాతప్త హృదయంతో ఉన్న కేసీఆర్‌కి వారి కుటుంబ సభ్యులకు ప్రధాని తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మిమ్మల్ని ఓడించి తప్పు చేశాం

మీ విలువ ఇప్పుడు తెలుస్తుంది.. క్షమించండి కేసీఆర్ సార్ • చేర్యాలలో వెలిసిన స్టిక్కర్లు

చేర్యాల, ఫిబ్రవరి 4 : మిమ్మల్ని ఓడించి తప్పు చేశాం...మీ విలువ ఇప్పుడు తెలుస్తుంది మాకు, క్షమించండి కేసీఆర్ సార్.. అంటూ సిద్దిపేట జిల్లా చేర్యాల ప్రాంతంలో ఆటోడ్రైవర్లు స్టిక్కర్లను తమ ఆటోలకు వేసుకుంటున్నారు. వారం రోజులుగా కేసీఆర్ సార్‌ను క్షమించాలని కోరుకుంటూ చేర్యాల మండలం ఆకునూరు, పెదరాజుపేట, ముస్త్యాల, గుర్జకుంట, దొమ్మాట, అర్జున పట్ల కు చెందిన ఆటోడ్రైవర్లు తమ ఆటోల బయట, లోపల ఇలాంటి స్టిక్కర్లను వేసుకుంటున్నారు. ఆటోలపై వెలసిన ఆ స్టిక్కర్లను చూసి ప్రయాణికులు కేసీఆర్ సార్ ఉన్నప్పుడే పాలన బాగుండే అని మాట్లాడుకుంటుండడం విశేషం. ఆటోలపై వెలిసిన స్టిక్కర్లు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి.

కులగణన తప్పుల తడక

- 42 శాతం రిజర్వేషన్లు, బీసీలకు సబ్‌ప్లాన్ ఊసేలేదు
- బిల్లు పెట్టి.. చట్టబద్ధత కల్పిస్తరేమో అనుకున్నం
- సర్వే నివేదికను కాంగ్రెస్ ఎమ్మెల్సీయే తగలబెట్టాలన్నడు
- అసెంబ్లీలో కులగణనపై చర్చ సందర్భంగా కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): కులగణన సర్వే తప్పుల తడకగా ఉన్నదని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. స్వయంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీయే ఈ నివేదికను తగలబెట్టాలని పిలుపునిస్తున్నారని ఉదహరించారు. కులగణన సర్వే నివేదికపై మంగళవారం అసెంబ్లీలో జరిగిన చర్చలో కేటీఆర్ మాట్లాడారు. కుల గణన సర్వేను ప్రభుత్వం క్యాబినెట్‌లో పెట్టి, ప్రత్యేక శాసన సభ సమావేశాలు నిర్వహిస్తున్నదంటే కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రత్యేక బిల్లు తెస్తున్నారేమోనని భావించామని చెప్పారు. బిల్లును శాసనసభలో ఆమోదింపజేసి చట్టబద్ధత కల్పిస్తారమోనని బలహీన వర్గాలకు చెందిన వారు ఆసక్తిగా ఎదురు చూశారన్నారు. కానీ ప్రభుత్వం ఆ ఊసే ఎత్తలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే చేస్తామని ప్రకటించినప్పుడు ఎవరికిపడితే వారికి వ్యక్తిగత సమాచారం ఇచ్చేస్తారా? అని రేవంత్‌రెడ్డి చెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. ఆయన చెప్పిన మాటల వీడియోలనే ప్రజలు ఎన్యుమరేటర్లకు చూపించారని, '57 రకాల ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారు? మా వ్యక్తిగత సమచారం ఎందుకు ఇవ్వాలి?' అని ప్రజలు ఎన్యుమరేటర్లను ప్రశ్నించారన్నారు. 2014లో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించినప్పుడు కూడా శాంతికుమారి, రామకృష్ణారావు, సందీప్ కుమార్ సుల్తానియా అధికారులుగా ఉన్నారని చెప్పారు. తొమ్మిదేన్నరేళ్లు తాను మంత్రిగా పనిచేశానని, వారితో ప్రభుత్వమే సర్వే చేయించిందని స్పష్టం చేశారు. సమగ్ర కుటుంబ సర్వే అధికారిక డాక్యుమెంట్ అని పారదర్శకత కోసం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు చెప్పారు. ఆనాడు ఒక్కరోజే కోటీ 3 లక్షల 95 వేల కుటుంబాలు, 3.68 కోట్ల మంది ప్రజలు సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్నారని గుర్తుచేశారు. అందులో బీసీల సంఖ్య 1,85,61,850 అని, జనాభాలో బీసీలు 51 శాతం ఉన్నారన్నారు. మైనార్టీల్లో ఉన్న బీసీలు 10 శాతం కలిపి మొత్తం 61 శాతం అని వెల్లడించారు. సమగ్ర కుటుంబ సర్వేలో 1.85 కోట్లు ఉన్న జనాభా ఇప్పుడు 1.64 కోట్లకు ఎలా తగ్గిందని ప్రశ్నించారు. 51 శాతం ఉన్న తమ జనాభా 46 శాతానికి ఎలా తగ్గిందని బీసీలు ప్రశ్నిస్తున్నారని చెప్పారు. శాసనసభ ప్రత్యేక సమావేశాలు అని చెప్పి.. ప్రభుత్వం కొత్తగా చెప్పిందేమీ లేదని, ఇటీవల మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పిన గణాంకాలనే అసెంబ్లీలో వెల్లడించారని ఎద్దేవా చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, సబ్‌ప్లాన్ తెస్తారని తాము భావించామని, కానీ ఇవేమీ లేకుండా ఒక పత్రాన్ని అసెంబ్లీకి తెచ్చి, చరిత్ర సృష్టించామని చెప్పుకొంటే ఎలా? అని ఆగ్రహం వ్యక్తంచేశారు.

కాంగ్రెస్ అంటే కూల్చివేతలు.. కాల్చివేతలు!

'కాంగ్రెస్ అంటే.. కూల్చివేతలు, కాల్చివేతలు, అణచివేతలు, ఆక్రమణలు, అరెస్టులు, జైళ్లు, నిర్బంధం, నియంతృత్వం' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పేదల వేదన, అరణ్య రోదనగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. 'కట్టుకున్న గూడు కండ్ల ముందే కూలితే, రెక్కల కష్టం రెప్పపాటులో ఒరిగిపోతే, కంటికిరెప్పలా కాపాడాల్సిన సర్కారు కాళ్ల కింద కర్కశంగా నలిపేస్తుంటే ఇది ప్రజాపాలన అంటారా? ప్రతీకార పాలన అంటారా? ఇది ఇందిరమ్మ రాజ్యమా? ఇది ఎమర్జెన్సీ పాలనా?' అని మంగళవారం ఎక్స్ వేదికగా నిలదీశారు. 'జాగో తెలంగాణ జాగో' అని పిలుపునిచ్చారు. హైడ్రా బుల్డోజర్ తన ఇంటిని కూల్చివేస్తుంటే, పోలీసుల నిర్బంధంలో ఓ వృద్ధుడు దీనంగా రోదిస్తున్న వీడియోను ఈ సందర్భంగా కేటీఆర్ పోస్టు చేశారు.

చర్చ లేకుండానే వాయిదానా?: పొన్నాల

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ): కులగణన సర్వేపై అసెంబ్లీ ప్రత్యేక సమావేశమైన వెంటనే ఎలాంటి చర్చ కూడా లేకుండానే 3 గంటలపాటు వాయిదా వేయడం ఏమిటని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య విమర్శించారు. అసెంబ్లీని వాయిదా వేసి క్యాబినెట్ సమావేశంలో గంటల తరబడి చర్చలు చూస్తుంటే ఎలాంటి ప్రభుతం నడుస్తున్నదో, పరిపాలన ఎలా ఉన్నదో అర్థమవుతున్నదని మండిపడ్డారు. 'ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది.. ఇలాంటి చర్యలు చూస్తుంటే ఆవేదనగా ఉన్నది' అని మంగళవారం ఒక ప్రకటనలో వాపోయారు.

శాసనమండలి నిరవధిక వాయిదా

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ) : బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాల ఆమోదం అనంతరం శాసనమండలి చైర్మన్ సభను నిరవధికంగా వాయిదావేశారు. మొదట బీసీ కులగణనపై చర్చ సందర్భంగా కులగణన తప్పుల తడకగా ఉందని పేర్కొంటూ బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. అనంతరం కులగణన నివేదికను సభ ఆమోదిస్తున్నట్టు చైర్మన్ ప్రకటించారు. అనంతరం ఎస్సీ కులగణనపై చర్చించి ఆమోదం తెలిపారు.

ఫార్మాట్ మార్చి రీసర్వే చేయాల్సిందే!

- గ్రేటర్ పరిధిలో 30% కూడా సర్వే పూర్తికాలేదు
- బీసీ, ఎస్సీ, ముస్లిం జనాభా ఎందుకు తగ్గింది?
- తీర్మానం చేస్తే సరిపోదు.. చట్టబద్ధత కల్పించాలి
- అసెంబ్లీ చర్చలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ): సమగ్ర కుటుంబ సర్వే ఫార్మాట్‌ను మార్చి, రీ సర్వే చేయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ డిమాండ్ చేశారు. కులగణనపై మంగళవారం అసెంబ్లీలో నిర్వహించిన చర్చలో తలసాని మాట్లాడారు. కులగణన సర్వే నిర్వహించి, కేవలం అసెంబ్లీలో తీర్మానం చేస్తే సరిపోదని, ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని చెప్పారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. సర్వే కోసం 57 అంశాలను పరిగణనలోకి తీసుకున్నారని, అనేక అంశాలు ఉండటంతో ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయని, తమకెందుకులే, అవసరం లేదన్న భావనతో చాలా మంది సర్వేలో పాల్గొననేలేదని సభ దృష్టికి తీసుకొచ్చారు. గత 15 ఏండ్లలో బీసీల జానాభా అంతగా పెరగలేదని సర్వేలో వెల్లడైందని, రాష్ట్రాభివృద్ధిలో వెనుకబడిన వర్గాలది కీలకపాత్ర ఉన్నదని, జనాభా తగ్గితే ఎలా సాధ్యమని ప్రశ్నించారు. బీసీ, ఎసీ, ముస్లిం జనాభా తగ్గినట్టుగా ఓసీల జనాభా పెరినట్టుగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించిన వివరాల ద్వారా తెలిసిందని, జనాభా తక్కువగా చూపితే రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు తగ్గే ప్రమాదం పొంచి ఉన్నదని హెచ్చరించారు. జీహెచ్ఎంసీ పరిధిలో 30% మంది కూడా సర్వేలో పాల్గొనలేదని, పాల్గొన్నవారిలో చాలామంది తమ వివరాలు చెప్పనేలేదని చెప్పారు. జనాభా దామాషా మేరకు రాజకీయ న్యాయం జరగాలని బీసీలు భావిస్తున్నారని తెలిపారు. కులాలవారీగా కూడా జనాభా వివరాలను ప్రభుత్వం వెల్లడించాలని తలసాని డిమాండ్ చేశారు.

జనాభా ఎందుకు తగ్గినట్టు?

రాష్ట్ర జనాభా వాస్తవంగా 4.33 కోట్లు ఉండాల్సిందని, ప్రస్తుతం సర్వేలో 3.54 కోట్లే ఉన్నట్టు ప్రభుత్వం చెప్తున్నదని, మిగతా జనాభా ఏమైపోయినట్టు అని తలసాని శ్రీనివాస్‌యాదవ్ అసెంబ్లీలో ప్రశ్నించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్రంలో 3.32 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్టు ఎన్నికల సంఘం ప్రకటించిందని తెలిపారు. అధికారిక లెక్కల ప్రకారం 6-17 మధ్య వయస్కులు 62.30 లక్షలు, 0-6 మధ్య వయస్కులు 38.99 లక్షలు ఉన్నట్టు చెప్తున్నారు. అన్నీ కలిపితే మొత్తం రాష్ట్ర జనాభా 4.33 కోట్లు ఉండాల్సి ఉండగా, సర్వేలో 3.54 కోట్ల మందే ఉన్నట్టు చెప్పారు. మిగతా జనం ఏమైనట్టు అని ప్రశ్నించారు. గతంలో రిజర్వేషన్లను పెంచాలని కోరుతూ అసెంబ్లీ తీర్మానం చేసి పంపామని, మళ్లీ ఇప్పుడు తీర్మానం చేసి పంపితే సరిపోదని, తమిళనాడు తరహాలో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. 3.1% సర్వే చేయలేదని ప్రభుత్వం చెప్పిందని, దీనిపై కోర్టుకెళ్తే ఇబ్బందులు తలెత్తుతాయని చెప్పారు. 21 లక్షల మంది బీసీలు, 1.79 లక్షల మంది ఎస్సీలు, 1.66 లక్షల మంది మైనార్టీలు చనిపోయినట్టుగా ప్రచారం జరుగుతున్నదని, దీనిపై క్లారిటీ తీసుకోవాలని తలసాని సూచించారు. ఉపకులాల వారీగా సైతం జనాభా వివరాలను వెల్లడించాలని తలసాని డిమాండ్ చేశారు.

భవిష్యత్తుకు రోడ్‌మ్యాప్: పొన్నం

కులగణన సర్వే భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలకు రోడ్‌మ్యాప్‌లాంటిదని మంత్రి పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. అసెంబ్లీలో కులగణన సర్వే నివేదికను సీఎం రేవంత్ ప్రవేశపెట్టిన తర్వాత పొన్నం మాట్లాడారు.

అఫీషియల్ లిక్విడేటర్ కార్యాలయం
1వ అంతస్తు, "కార్పొరేట్ భవన్", బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్-500068.
ఫోన్ నం.లు 040-29803086/3186. ఇ-మెయిల్ : ol.hyderabad@mca.gov.in

గౌరవనీయ తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో: హైదరాబాద్ వద్ద
(ప్రారంభ అధికారపరిధి)
కంపెనీ పిటిషన్ నెం.328 ఆఫ్ 2015 లో
కంపెనీ అప్లికేషన్ నెం.89 ఆఫ్ 2022లో I.A.No.1 ఆఫ్ 2025
కంపెనీల చట్టం, 1956 విషయంలో
మరియు
మెసర్స్ GE గోదావరి ఇంజినీరింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో కలదు) విషయంలో
బిగువ తెలిపిన వారి మధ్య:
మెసర్స్ GE గోదావరి ఇంజినీరింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో కలదు)
ప్రాతినిధ్యం వహిస్తున్నవారు అఫీషియల్ లిక్విడేటర్,
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, హైదరాబాద్ కొరకు ...దరఖాస్తుదారు
మరియు
1. శ్రీ కరాండె నీరజ్, ఎక్స్-మేనేజింగ్ డైరెక్టర్, ప్లాట్ నెం.136 మరియు 137, రోడ్ నెం.3, ఫేజ్-II, మైత్రినగర్, మియాపూర్, హైదరాబాద్-500049 మరియు 3 ఇతరులు ...ప్రతివాదులు

బిగువ తెలిపిన వారికి,
1. శ్రీ కరాండె నీరజ్, (ఎక్స్-మేనేజింగ్ డైరెక్టర్), ప్లాట్ నెం.136 మరియు 137, రోడ్ నెం.3,ఫేజ్-II, మైత్రినగర్, మియాపూర్, హైదరాబాద్-500049. **C.A.No.89/2022లో ప్రతివాది నెం.1**
2. శ్రీ శోభ నీరజ్, (ఎక్స్-డైరెక్టర్), ప్లాట్ నెం.136 మరియు 137, రోడ్ నెం.3, ఫేజ్-II, మైత్రినగర్, మియాపూర్, హైదరాబాద్-500049. **C.A.No.89/2022లో ప్రతివాది నెం.2**
3. శ్రీ మహ్మద్ అజార్ మియా, (ఎక్స్-డైరెక్టర్), ఇం.నెం.8-3-338/678/480/ఎ, కార్మికనగర్, యూసుఫ్‌గూడ, హైదరాబాద్-500045. **C.A.No.89/2022లో ప్రతివాది నెం.3**

నోటీస్
సేల్ డీడ్ తేది 29-08-2019 ద్వారా విక్రయించబడిన అన్ని అసెట్స్‌తో సహా, (i) ప్రతివాది నెం.4కు ప్రతివాది నెం.1 ద్వారా నిర్వహించబడిన ఫ్యాక్టరీ ఆవరణ అమ్మకంను చెల్లనిదిగా ప్రకటించుటకు, (ii) సర్వే నెం.655, పెద్దాపూర్ (గ్రామం), సదాశివపేట్ (మం), సంగారెడ్డి జిల్లా వద్ద గల ఎక. 2.20 విస్తీర్ణం ఫ్యాక్టరీ ఆవరణను అఫీషియల్ లిక్విడేటర్‌కు అప్పగించవల్సిందిగా ప్రతివాది నెం.1 & 4 వారికి ఆదేశించుటకు ఉత్తర్వు నిమిత్తం కంపెనీలు (కోర్ట్) రూల్స్, 1959లోని రూల్ 9 మరియు 11తో చదువబడు కంపెనీల చట్టం, 1956లోని సెక్షన్ 441, 445(3), 446, 457 మరియు 537 క్రింద గౌరవనీయ తెలంగాణ ఉన్నత న్యాయస్థానం, హైదరాబాద్ సమక్షంలో IA No.1/2025తో సహా C.P.No.328/2015లో కంపెనీ అప్లికేషన్ నెం.89/2022ను అఫీషియల్ లిక్విడేటర్ దాఖలు చేశారని తెలియజేయడమైనది.
సదరు విషయం గౌరవనీయ తెలంగాణ ఉన్నత న్యాయస్థానం, హైదరాబాద్‌లో కంపెనీల వ్యవహారాలపై గౌరవనీయ జడ్జి సమక్షంలో విచారణ నిమిత్తం 25-02-2025న ఉ.10.30 గం.కు వాయిదా వేయబడినది. పైన తెలిపిన ప్రతివాది నెం.లు.1, 2 మరియు 3 వారు సదరు గౌరవనీయ ఉన్నత న్యాయస్థానం సమక్షంలో స్వయంగా లేదా అడ్వకేట్ ద్వారా హాజరు కావల్సిందిగా తెలియజేయడమైనది, పైన తెలిపిన సదరు తేదీన హాజరు కావడంలో మీరు విఫలమైతే సదరు విషయం మీ పరోక్షంలో విచారణ జరిపి నిర్ణయించబడును.
(గౌరవనీయ ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వు ద్వారా)
తేది: 31-01-2025 **తేది: 31 జనవరి 2025** సం/-
ప్రదేశం: హైదరాబాద్ **(U.K. సాహూ, ICLS)**
అఫీషియల్ లిక్విడేటర్,
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం, హైదరాబాద్

బీసీ, ఎస్సీలు తగ్గడమేమిటి?

- ఓసీలు పెరిగి.. బీసీ, ఎస్సీల సంఖ్య ఎందుకు తగ్గింది?
- లోపాల సవరణకు మళ్లీ సర్వే చేయాలి
- నివేదికపై సభలో సుదీర్ఘ చర్చ జరపాలి
- మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి

శాసనమండలి నుంచి వాకౌట్ చేస్తున్న మండలి విపక్షనేత మధుసూదనాచారి, కవిత, మహమూద్ అలీ, వాణిదేవి, తక్కళ్లపల్లి, శేరి సుభాశ్‌రెడ్డి తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే లెక్కలు తప్పుల తడకగా ఉన్నాయని శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి ఆగ్రహం వ్యక్తంచేశారు. సర్వేలో జనాభా లెక్కలు కూడా తగ్గాయని, లోపాలను గుర్తించి, వాటిని సవరించేందుకు మళ్లీ సర్వే జరపాలని సూచించారు. ఈ లెక్కలు కాంగ్రెస్‌కు బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధిని వెల్లడిస్తున్నాయని ఎద్దేవా చేశారు. మంగళవారం శాసనమండలిలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే-2024 నివేదికపై చర్చ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ.. ఇలాంటి ప్రతిష్టాత్మకమైన అంశంపై సాధారణ చర్చ కాకుండా సుదీర్ఘ చర్చకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు రావాలని కోరారు. బీసీల హక్కులు, అవకాశాలు, అభివృద్ధికి సంబంధించిన విషయంలో పూర్తి డాటా వివరాలు సభలో పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కేవలం స్టేట్‌మెంట్ పెట్టి ప్రకటన చేస్తామనడంతో చిత్తశుద్ధిపై అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. ప్రభుత్వం సభ నిర్వహిస్తున్న తీరు దారుణంగా ఉన్నదని, కులగణనపై చర్చ అని చెప్పి, ఇప్పుడు ఎస్సీ వర్గీకరణను కూడా చేర్చడమేమిటని ప్రశ్నించారు. సభ ప్రారంభమైన తర్వాత మళ్లీ షెడ్యూల్ మార్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ వ్యవహరాలు బీసీ రిజర్వేషన్‌పై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనడానికి నిదర్శనమని పేర్కొన్నారు.

బీసీ, ఎస్సీ జనాభా ఎందుకు తగ్గింది?

కులగణనపై ప్రభుత్వ నివేదిక కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుగా ఉన్నదని, ఇదేమి సర్వే అని మధుసూదనాచారి మండిపడ్డారు. కేవలం ఓసీ జనాభా పెరిగి బీసీ, ఎస్సీల జనాభా తగ్గడం ఏమిటని ప్రశ్నించారు. కులగణన లెక్కలు ఇవ్వకుండా క్లారిఫికేషన్లు మాత్రమే చెప్పాలనడం ఏమిటని నిలదీశారు. సర్వే వివరాలపై ఎన్నో అభ్యంతరాలున్నాయని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2014లో పండుగ వాతావరణంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిందని, విదేశాల్లో ఉన్న తెలంగాణ వారు కూడా వచ్చి సర్వేలో పాల్గొన్నారని గుర్తుచేశారు. అప్పటి సర్వేతో పోల్చితే 2024 సర్వేలో బీసీ జనాభా 20 లక్షలు తగ్గిందని, దీంతో రాష్ట్రవ్యాప్తంగా బీసీలు నష్టాపోతున్నామని గగ్గోలు పెడుతున్నారని చెప్పారు. బీసీల రిజర్వేషన్లు తగ్గించడానికే ఇలా నివేదిక రూపొందించారనే అనుమానాలున్నాయని పేర్కొన్నారు.

మండలి నుంచి బీఆర్ఎస్ వాకౌట్

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే-2024 నివేదికపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తంచేశారు. మంగళవారం శాసనమండలి నుంచి వాకౌట్ చేశారు. కులగణన పేరుతో బీసీ హక్కులు కాలరాస్తున్నారని మధుసూదనాచారి ఆరోపించారు. అందుకే నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశామని తెలిపారు.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

ఒక వర్గం జనాభా ఎలా పెరిగింది?

- అన్ని వర్గాల జనాభా ఎందుకు తగ్గింది?
- కేవలం ప్రకటనలతో ఉపయోగం లేదు
- స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వాలి
- శాసనమండలిలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నమస్తేతెలంగాణ) : ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో ఎస్సీ, ఎస్టీ, బీసీల జనాభా తగ్గినట్టు, ఓసీల జనాభా పెరిగినట్టు కనిపిస్తున్నదని, అన్ని వర్గాల జనాభా తగ్గి కేవలం ఒక వర్గం జనాభా ఎలా పెరుగుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కులగణనపై మంగళవారం శాసనమండలిలో జరిగిన చర్చలో ఆమె మాట్లాడుతూ కులగణన విషయంలో తదుపరి కార్యాచరణను ప్రభుత్వం ప్రకటిస్తుందని అందరూ భావించారని, కానీ రెండు రోజుల క్రితం క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి విలేకరుల సమావేశంలో చెప్పిన విషయాలనే ప్రకటన రూపంలో కౌన్సిల్‌లో చెప్పడం ద్వారా ఉపయోగమేమిటో ప్రభుత్వం చెప్పాలని నిలదీశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు రిజర్వేషన్లను పెంచిన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తారా? లేదా? అన్నదానిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలను, బీసీ ముస్లింల జనాభాను వేరు చేసి ప్రభుత్వం చెప్తున్నదని, జనాభాను తక్కువ చేసి చూపాలన్న ఉద్దేశంతోనే ఇలా చేస్తున్నారన్న అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. ప్రభుత్వం నిర్దిష్టమైన కార్యాచరణను ప్రకటించాలని ప్రతిపాదించారు. ఇంతవరకు కచ్చితమైన డాటానే లేదని ప్రభుత్వం చెప్పడం సరికాదన్నారు. 2011 జనాభా లెక్కలు అందుబాటులో ఉన్నాయని, అంతర్జాతీయంగా, దేశీయంగా పదేండ్లలో సగటున 13.5 శాతం జనాభా పెరుగుతుందన్న అంచనా ఉన్నదని తెలిపారు. ఆ లెక్కన ఇప్పుడు తెలంగాణ జనాభా 4 కోట్ల 18 లక్షలు ఉండాలని చెప్పారు. తమ ఇండ్లకు సర్వే చేసేందుకు ఎన్యుమరేటర్లు రాలేదని ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయని సభ దృష్టికి తెచ్చారు. మరోసారి వారి వివరాలను సేకరించేందుకు ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు.

శాసనసభకు తీరని అవమానం!

- నిమిషంలోనే సభ వాయిదా వేస్తారా?
- సర్కార్ వైఖరిపై బీఆర్ఎస్ ఫైర్
- ఉమ్మడి రాష్ట్రంలోనూ ఇలా జరగలేదు: వేముల
- బీసీలకు ఇచ్చే గౌరవం ఇదేనా?: గంగుల
- పిలిచి అవమానిస్తారా: తలసాని

మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల, పక్కన తలసాని, గంగుల, వివేకానందరెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, కాలేరు, విజయుడు, సంజయ్‌కుమార్

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ): ప్రారంభమైన నిమిషంలోనే శాసనసభను వాయిదా వేయడం సభకు తీరని అవమానమేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మండిపడ్డారు. మునుపెన్నడూ లేని విధంగా ఒక్కమాట కూడా మాట్లాడకుండా వాయిదా వేసిన ప్రభుత్వ చర్యతో శాసనసభతోపాటు రాష్ట్రం పరువు పోయిందని విమర్శించారు. మంగళవారం శాసనసభ వాయిదా అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, గంగుల కమలాకర్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, కేపీ వివేకానందగౌడ్, విజయుడు, డాక్టర్ సంజయ్‌కుమార్ మాట్లాడారు. సభా నిబంధనలను తుంగలో తొక్కారని, ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో కూడా ఇలా జరుగలేదని వేముల ప్రశాంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. క్యాబినెట్ మీటింగ్ పూర్తి కాలేదని సభను వాయిదా వేస్తారా? అని ప్రశ్నించారు.

బీసీలకు కాంగ్రెస్ ధోకా: గంగుల

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చే గౌరవం ఇదేనా? ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రశ్నించారు. సభ్యులను 11 గంటలకు రావాలని చెప్పి వాయిదా ఎలా వేస్తారని నిలదీశారు. 'క్యాబినెట్ చర్చ లేకుండా, అప్రూవల్ లేకుండా ఇదేం పద్ధతి అని ప్రశ్నించారు. కులగణన శాస్త్రీయంగా జరగాలి. కులసంఘాల పెద్దలు, మేధావులతో చర్చించాలి. ఆ తర్వాతే జీవో ఇవ్వాలి' అని డిమాండ్ చేశారు. బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తున్నదని, మొదటి నుంచి కాంగ్రెస్ బీసీలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నదని మండిపడ్డారు.

పిలిచి అవమానిస్తారా?: తలసాని

శాసనసభ రూల్స్, ప్రొసీజర్‌ను తుంగలో తొక్కారని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆందోళన వ్యక్తంచేశారు. తెలంగాణలో నూటికి తొంభై శాతం బడుగు బలహీనవర్గాలు, దళితులు, గిరిజనులు, మైనార్టీ ప్రజలే ఉన్నారని, ఈ రోజు అసెంబ్లీలో ఏం జరుగుతుందోనని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని చెప్పారు. క్యాబినెట్ సమావేశం ఒకరోజు పెట్టుకుంటే ఏమయ